విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండో రోజు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్

జడ్‌పి చైర్మన్ ఎన్నిక నేడే!

- క్యాంపు నుంచి జిల్లాకు చేరిన జడ్‌పిటిసిలు
- సర్వం సిద్ధం చేసిన జిల్లా అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహణకు సర్వం సిద్ధమైంది. జిల్లా పరిషత్ అధికార యంత్రాంగం కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్న ఎన్నికకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేసింది. ఇప్పటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు దఫాలుగా జిల్లాలోని 50 మంది జడ్‌పిటిసిల్లో ఒంటిమిట్ట, పులివెందుల జడ్‌పిటిసిలు మినహా 48 మందికి చైర్మన్ ఎన్నిక నిర్వహణకు సంబంధించిన నోటీసులు జారీ చేసింది. జిల్లా పరిషత్ సమావేశ హాలులో జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహణలో అనుసరించాల్సిన విధివిధానాలపై కసరత్తు చేసింది. వైసిపి జిల్లా నాయకత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జడ్‌పిటిసిలను హైదరాబాద్ నగరంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించింది. సుమారు 36 నుంచి 41 మంది జడ్‌పిటిసిలను తరలించింది. మూడ్రోజుల అనంతరం బుధవారం రాత్రి 10 గంటల సమయానికి జిల్లా కేంద్రానికి తరలించింది. అనంతరం రాత్రి పూట నిర్వహించనున్న ప్రత్యేక శిబిరానికి తరలించింది. రాత్రి పూట రెండవ దఫా నిర్వహించనున్న శిబిరంలో చైర్మన్ అభ్యర్థి బ్రహ్మంగారిమఠం జడ్‌పిటిసి రామగోవిందరెడ్డి గెలుపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు చేసినట్లు తెలిసింది. అనంతరం గురు వారం ఉదయం 10.30 గంటల సమయంలో జడ్‌పి సమావేశ హాలులో చైర్మన్ ఎన్నిక సమయానికి హాజరు పరిచేలా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఉదయం 11 గంటలకు జడ్‌పి చైర్మన్ ఎన్నిక ప్రక్రియ జరగనుంది. మరోవైపు జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహణపై జిల్లాలోని గోపవరం, ఒంటిమిట్ట, పులివెందులకు చెందిన పలువురు కోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాత్రి ఏడు గంటల అనంతరం కోర్టు ఎటువంటి ఆదేశాలు జారీ చేస్తుందనే ఉత్కంఠ నెలకొంది.

‘పది’ ప్రశ్నపత్రం లీకేజీలో 9 మంది అరెస్టు

- ఐడి కార్డు, మ్యాథ్స్ ప్రశ్నపత్రం, 4 సెల్ ఫోన్లు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో డిఎస్‌పి వెంకటేశ్వర్లు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి మ్యాథ్స్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో 9 మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి ఐడి కార్డు, మ్యాథ్స్ ప్రశ్నపత్రం, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు కడప డిఎస్‌పి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం కడప డిఎస్‌పి కార్యాలయం నుంచి మీడియాకు వివరాలను విడుదల చేశారు. నిందితులను ఖాజీపేట మండలం, ఏటూరు గ్రామం, అల్లాడుపల్లె క్రాస్ రోడ్డు దగ్గర అరెస్టు చేశామని తెలిపారు. పేపర్ లీక్ చేయడానికి, షేర్ చేయాడానికి ఉపయోగించిన సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టు అయిన నిందితుల్లో సాయిమహేష్, విగ్నేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రావణి, మధుయాదవ్, ఎం.రామకృష్ణ మూర్తి, ఎన్.శ్రీనివాసరెడ్డి, ఎం.రమణ ఉన్నారని పేర్కొన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ప్రజలు డయల్ 112, సిఐ కమలాపురం సర్కిల్ 9121100529, ఎస్ఐ 9121100532 నంబర్లు సంప్రదించాలని కోరారు.

మాట్లాడుతున్న విజయభాస్కర్

టౌన్ ప్లానింగ్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-కడప అర్బన్

పుర, నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే భవన నిర్మాణాలకు ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలపై బుధవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల ఎల్‌టిపి, ప్రణాళిక సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిడిటిపి విజయ భాస్కర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో నిబంధనలను మరింత సరళీకరిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ జిఒ నంబర్లు 3, 4, 5, 7, 20 జారీ చేసిందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టేవారు స్వీయ ధ్రువీకరణతో ఎల్‌టిపిల ద్వారా 24 గంటల్లోపే ప్లాన్ అప్రూవల్ పొంద వచ్చన్నారు. ప్రణాళికా సిబ్బంది భవన నిర్మాణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని చెప్పారు. 300 చదరపు మీటర్ల లోపు భవనాలకు యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆర్కిటెక్చర్లు, ఇంజినీర్లు, టౌన్ ప్లానర్లు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. లేఅవుట్‌కు తప్పకుండా అనుమతులు ఉండాలని పేర్కొన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సులువుగా అనుమతులు పొందేలా ప్రభుత్వం నిబంధనలను సరళతరం చేసిందని తెలిపారు. అనుమానాలను నివృత్తి చేశామని చెప్పారు. సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీం క్రింద భవన నిర్మాణ అనుమతులను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జారీ చేస్తూ ఉండేదని, ఇకపై పట్టణ స్థానిక సంస్థలు జారీ చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ‘కుడా’ పిఒ శైలజ, అన్నమయ్య పిఒ సంధ్య, సిపి రమణ, టిపిఒ మునిరత్నం, టిపిఒ రత్నరాజు, ఎసిపిలు మునిరత్నం, మునిలక్ష్మి, టౌన్ ప్లానింగ్, వార్డ్ ప్లానింగ్, రెగ్యులర్ సెక్రటరీస్, ఎల్‌టిపిఎస్, బిల్డర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-కడప అర్బన్

హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న జెఎస్ఒఎస్ చిల్డ్రన్స్ హోమ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్, మైదుకూరు జనసేన పార్టీ నాయకులు గోగు లక్ష్మీ భరత్ ఆధ్వర్యంలో అన్నదాన చేశారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర హాజరయ్యారు. కార్యక్రమంలో కడప జనసేన పార్టీ నాయకులు జి.వి.రమణ, తుంగ రమణయ్య, తెలుగు జర్నలిస్ట్ ఫోరం జిల్లా కన్వీనర్ ఉప్పు శ్రీకాంత్, అబ్బన్నగారి రాజగోపాల్, శేషు రాయల్, నాగరాజు, తిరుమల శెట్టి సిద్ధార్థ, తోట సుమన్, వంశీకృష్ణ, హుస్సేన్, బాలునాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, సాయికృష్ణ ఆచారి, అతికారి నాగేంద్ర, గోపాల్ నాయక్, ఇతర ముఖ్య నాయకులు, మెగా అభిమానులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న జనసేన నాయకులు

‘పది’ పరీక్షకు 27,730 మంది హాజరు

ప్రజాశక్తి-కడప అర్బన్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 27,730 మంది హాజరయ్యారు. బుధవారం ఫిజికల్ సైన్స్ పరీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారు. జిల్లాలో 161 సెంటర్లలో రెగ్యులర్ 27,877 మందికి గాను 27,730 మంది హాజరయ్యారు. 147 మంది గైర్హాజరయ్యారు. ప్రయివేట్ విద్యార్థులు 191 మందికి గాను 172 మంది హాజరయ్యారు. 19 మంది గైర్హాజరయ్యారు. 13 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 70 సెంటర్లకు, 88 సెంటర్‌లకు సిట్టింగ్ స్క్వాడ్‌లను కేటాయించారు. జిల్లా నోడల్ ఆఫీసర్ బి.మధుసూధనరావు మూడు సెంటర్లు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె.శామ్యూల్ నగరంలోని రెండు సెంటర్లను, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.షంషుద్దీన్ నాలుగు సెంటర్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతూ ఉన్నాయని తెలిపారు.

బాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా రమణ

ప్రజాశక్తి-కడప అర్బన్ : భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎం.వి.రమణ ఎన్నికయ్యారు. ఇటీవల గుంటూరులో 26 జిల్లాల బాస్ ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశంలో రమణను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఎన్నిక, ప్రమాణ స్వీకారం బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో చేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా యు.గణపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లం తాతయ్య ఎన్నికయ్యారన్నారు. బహుజనుల చైతన్యం కొరకు తనవంతు కృషి చేస్తానని, కులనిర్మూలన, స్టేట్ సోషలిజం, సాంస్కృతిక చైతన్యమే లక్ష్యంగా పనిచేసి రాజ్యాధికారం వైపు అడుగు లేస్తామని రమణ పేర్కొన్నారు. నా పైన నమ్మకంతో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించిన బాస్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌కి ధన్యవాదాలు తెలిపారు.

ఉన్నత స్థానాలు అధిరోహించాలి

ప్రజాశక్తి - కడప: విద్య విలువైనదని, క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. బుధవారం కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహంను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో విద్యార్థులు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వీరయ్య పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కడప అర్బన్ : ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, కలెక్టర్ ఆదేశాలతో ఈ నెల 27న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు సంక్షేమ అధికారి ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో ఇఫ్తార్ విందు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రజలు, మత పెద్దలు, విద్యావేత్తలు పాల్గొనాలని తెలిపారు.

మైనార్టీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కడప అర్బన్ : ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకంలో భాగంగా రుణాల కొరకు మైనార్టీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీలో ఉన్న ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, పారసీకుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 08562-241137, 9849901140 నంబర్లు సంప్రదించాలని పేర్కొన్నారు.

రేపు జాబ్ మేళా

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైదుకూరు పోరుమామిళ్ల రోడ్డు తెలుగు గంగ కాలనీలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు జాబ్ మేళా ఉంటుందని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమో, డిగ్రీ, పీజీ విద్యార్హత ఉన్నవారు అర్హులనే పేర్కొన్నారు. వయసు 18 నుంచి 35 సంవత్సరాలు లోపు ఉండాలని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు జిరాక్స్ కాపీలు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

ప్రభుత్వాలకు కడప ఉక్కుపై ఆసక్తి లేదు

‘కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు’ సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి కడప ఉక్కుపై ఆసక్తి లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ అధ్యక్షతన ‘కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు’ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విభజన చట్టం 2014 పార్లమెంట్ హామీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం సెయిల్ ఆధ్వర్యంలో నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. విభజన ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలు పెరగాలన్న దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ అభివృద్ధి కావాలన్నా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం తప్పనిసరని పేర్కొన్నారు. విభజన చట్టంలోని హామీలు ఏ ఒక్కటి నేటి వరకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్, వైసిపిలు కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై ఆసక్తి కనబరచడం లేదని విమర్శించారు. 2025 రాష్ట్ర బడ్జెట్లో గానీ కేంద్ర బడ్జెట్‌లో గానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో కొలువుతీరిన బిజెపి మైనార్టీ ప్రభుత్వం అడగకపోయినా రాష్ట్రంలోని పాలక ప్రతిపక్ష పార్టీలు టిడిపి వైసిపిలు మద్దతిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రానికి నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఇప్పటికైనా రాష్ట్రంలోని పాలక ప్రతిపక్షాలు బిజెపి వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. రాయలసీమలోని కాటన్ మిల్లులు, పాల పరిశ్రమలు, ఆల్విన్ సంస్థలు, నూనె మిల్లులు, పేపర్ మిల్లులు అనేక మూతపడ్డాయని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన ద్వారా వచ్చిన ఒకే ఒక్క కడప ఉక్కు ఫ్యాక్టరీ కూడా శంకుస్థాపనల, పరిశ్రమగాను టెంకాయలు కొట్ట డానికి రూ.10 కోట్లు ఖర్చు చేసిన వైనం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాయలసీమ సమగ్ర అభివృద్ధికి రూ.500 కోట్లు ఇస్తానని పార్లమెంటులో ప్రకటించిన బిజెపి ప్రభుత్వం రూ.50 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. రాయలసీమలో ఉన్న ఎపిజిబి బ్యాంకును, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను రాజధాని అమరావతికి తరలించారని గుర్తు చేశారు. జిల్లాలోని ప్రతి గ్రామం నుండి పార్లమెంట్ వరకు కడప ఉక్కు ఉద్యమం వాణి వినిపించాలని సిపిఎం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ, సిపిఎం సీనియర్ నాయకులు బయన్న, జమ్మలమడుగు, పులివెందుల, మైదుకూరు మండలాల కార్యదర్శులు ఏసుదాసు, గఫూర్, షరీఫ్, నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ సురేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, లాయర్ హరిత, ప్రొద్దుటూరు పట్టణ కమిటీ సభ్యులు బాబు, సర్వేశ్వరమ్మ, వెంకటసుబ్బయ్య, నాగలక్ష్మి, రాములమ్మ, కృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు విశ్వనాథ్, డేవిడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

సదస్సుకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు

లక్ష గృహాలకు సోలార్ ఏర్పాటే లక్ష్యం

- విద్యుత్ ఎస్ఇ రమణ

ప్రజాశక్తి - కడప

లక్ష గృహాలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వైఎస్ఆర్ కడప జిల్లా విద్యుత్ ఎస్ఇ ఎస్.రమణ తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు లక్ష్యం సాధనపై కడప విద్యుత్ భవన్‌లోని ఎస్ఇ ఛాంబర్లో సంస్థాపన వెండర్స్‌తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిలో వాట్ సామర్థ్యంకు రూ.30 వేలు, రెండుకైతే రూ.60 వేలు, మూడుకైతే రూ.78 వేల చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని తెలిపారు. రాయితీ పోను మిగిలిన మొత్తంకు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు ఇస్తుందన్నారు. బిసి కేటగిరీ వారికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అధనంగా మరో రూ.20 వేలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ పథకం గృహ వినియోగదారులకి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. కడప జిల్లాలో 67,374 మంది వినియోగదారులు నమోదు చేసుకున్నారని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ పనులు పూర్తయిన వారికి సబ్సిడీ మొత్తం వారి బ్యాంకు ఖాతాలలో జమైనామయని తెలిపారు. రానున్న కాలంలో విద్యుత్ వాహనాల ప్రాధాన్యత అధికంగా ఉంటుందన్నారు. సౌరశక్తి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం వల్ల వచ్చే లబ్ధిపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో నెడ్‌క్యాప్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యల్లారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోహన్, జూనియర్ ఇంజినీర్ సుధీర్, సంస్థాపక వెండర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ ఎస్.రమణ

రేపు కడప బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - కడప

కడప బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 28వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి పి.జయరామిరెడ్డి తెలిపారు. అదేరోజు సాయంత్రం 4:30 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం విజేతలను ప్రకటించనున్నట్లు చెప్పారు. కడప బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్క్రూట్‌ని, నామినేషన్ల ఉపసంహరణ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ముగిసిందన్నారు. కడప బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో 577 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారులు రాంబాబు, మోజస్ జాషువా, అలీఖాన్, విక్రమ్ పాల్గొన్నారు.

త్వరలో మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు

ప్రజాశక్తి - కడప : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని చూసిన వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం పరారవుతున్న సంఘటనలు సంభవిస్తున్నాయని పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎనిమిది రోజుల నుండి లోక్‌సభలో రాహుల్ గాంధీ మాట్లాడటానికి ప్రయత్నించినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వం ముఖం చాటేస్తున్న విధంగా సభను అర్ధాంతరంగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. మంత్రులు, ఎంపీలు మాట్లాడటానికి అన్నట్లు లోక్‌సభను నడుపుతున్నారని ఆరోపించారు. అధికార పక్షానికి మాత్రమే సభ ఉన్నట్లు నడపడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ధాటికి కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వణుకుతోందన్నారు. త్వరలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పతనం కాయమని పేర్కొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - కడప

రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం న్యాయబద్ధంగా దర్యాప్తు చేపట్టాలని న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ కోరారు. ప్రవీణ్ కుమార్ అనుమానస్పద మృతికి బుధవారం సంతాప కార్యక్రమం నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. న్యాయబద్ధంగా పోస్టుమార్టం రిపోర్ట్ రావాలని, పాస్టర్ మృతికి కారణాన్ని పోలీసులు, ప్రభుత్వం బాధ్యత తీసుకొని పూర్తిగా దర్యాప్తు చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వాసులు పి.రవితేజ, శాంతిరాజు, నరసయ్య, రోజా, సుగుణమ్మ, సమాధానమ్మ పాల్గొన్నారు.

డిఎస్‌సి 2వ విడత శిక్షణకు ఎంపికలు

ప్రజాశక్తి-కడప అర్బన్

డిఎస్‌సి రెండవ విడత శిక్షణకు ఎంపికలు ఈ నెల 28లోపు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జ్ఞానభూమి పోర్టల్‌లో వెబ్ ఎంపిక సేవ ప్రారంభమైందని తెలిపారు. షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు తమ వెబ్ ఎంపీలను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. డిఎస్‌సి ఎంపికల కోసం షార్ట్ లిస్టు చేయబడిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబితా వెబ్ పోర్టల్ లో ప్రదర్శించినట్లు తెలిపారు. ఫేస్ వన్ వెబ్ ఎంపికకు ఎడిట్ ఆప్షన్ లేదని పేర్కొన్నారు.

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - కడప

విద్యార్థులు పారిశ్రామిక సందర్శనల ద్వారా చిన్న మధ్య తరహా పరిశ్రమలపై అవగాహన పెంచుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం పురుషుల కళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు కెప్టెన్ డాక్టర్ నీలయ్య, ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి.రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం కళాశాల వాణిజ్య శాస్త్ర విద్యార్థులు కడప నగర శివారు ప్రాంతంలోని మారుతి ఇండస్ట్రీస్, గంగా ప్లాస్టిక్, ఆల్ సఫా పరిశ్రమలను సందర్శించారు. నీలయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే వ్యవస్థాపకులుగా ఎదగాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు, సబ్సిడీలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ మధుసూదన, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ నాగరాజు, రెడ్డిబాషా రాధిక, లావణ్య, మంజు భార్గవి, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ భవన్ ఎదుట నిరసన : సిపిఎం

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని తక్షణమే ఆపకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ మోహన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం నగరంలోని సిపిఎం కార్యాలయంలో విద్యుత్ షాకులు పేరుతో రూపొందించిన బుక్ లేట్‌ను ఆవిష్కించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెరవేసే టైం ఆఫ్ డే టారిఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణమని పేర్కొన్నారు. రోజు వారీ డిమాండ్‌ను బట్టి ఛార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఇఆర్‌సి అనుమతించడం దారుణమని చెప్పారు. సోలార్ విద్యుత్తు యూనిట్ రూ.1.99కి టెండర్లు పడిన రోజుల్లో సెకితో రూ.2.49కి కొంటామని ఒప్పందం చేసుకోవడం సరైనదకాదన్నారు. సెకితో ఒప్పందం చేసుకోవడాన్ని తొలి నుంచి సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. సెకితో ఒప్పందం వల్ల 25 ఏళ్ల పాటు రాష్ట్ర ప్రజలు రూ.లక్ష కోట్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇది మోయలేని భారం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల అమర్చే కాంట్రాక్టు అదానికి కట్ట పెట్టారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని, సెకీ ఒప్పందాలు రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్స్‌తో ఈ నెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు కడప నగరంలోని మహవీర్ సర్కిల్ వద్ద ఉన్న విద్యుత్ భవనం ఎదుట ఆందోళన చేపట్టాలని సిపిఎం నిర్ణయించిందన్నారు. ఈ ఆందోళనలో ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరిరెడ్డి, నగర కమిటీ సభ్యులు కుమారస్వామిరెడ్డి, ఎన్.రామకృష్ణారెడ్డి, విజయ్, మహేష్ పాల్గొన్నారు.

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ఇళ్లకు మార్కింగ్ వేస్తున్న అధికారులు

రోడ్డు వెడల్పునకు సహకరించండి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో చేపట్టే రోడ్డు వెడల్పు పనులకు కడప రోడ్డులో ఉన్న ఇళ్ల యాజమానులు సహకరించాలని తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి కోరారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుండి పాత జిల్లా పరిషత్ బాలికల పాఠశాల రహదారి వరకు ఉన్న ఇళ్లకు బుధవారం రోడ్డు భవనాల శాఖ అధికారులు తహశీల్దార్ సమక్షంలో కొలతలు తీసి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రోడ్డు భవనాల శాఖ అధికారులు మార్కింగ్ వేసిన వరకు ఇళ్లను యాజమాలు తొలగించాలని కోరారు. ప్రభుత్వం నష్టపరిహారం కూడా ఇచ్చిందన్నారు. గతంలో మార్కింగ్ వేసిన కొన్ని గృహాలు రోడ్డు పరిధిలో ఉన్నాయని, వాటిని కచ్చితంగా తొలగించాల్సాదేనన్నారు. త్వరితగతిన గృహ యాజమానులు మార్కింగ్ వేసిన చోటికి తొలగించి, డ్రెయినేజీ పనులు జరిగేందుకు సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అధికారులే తొలగించాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అధికారులు మనోహర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, సర్వేయర్లు, ఆర్ఐ లోకేష్, రోడ్డు భవనాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వేలాడుతున్న తీగలను పరిశీలిస్తున్న మనోహర్ రెడ్డి, వరప్రసాద్

ప్రమాదకర విద్యుత్ తీగలను తొలగించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని చెన్నా రెడ్డి కాలనీలో ఉన్న మసీద్ భవనంపై అత్యంత ప్రమాదకరమైన స్థాయిలో తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయి. వీటిని తక్షణమే తొలగించాలని ముస్లిం పెద్దలు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు వారు బుధవారం విద్యుత్ లైన్లను పరిశీలించారు. మసీద్‌పై చేతికి అందే ఎత్తులో అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ఆశాఖ అధికారులకు ఫోన్ చేశారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణనిస్తున్న సూపర్‌వైజర్లు

నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పిల్లల్లో నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా అంగన్వాడీ టీచర్లు పని చేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగసుభాషిణి, సుభద్ర పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ పాఠశాలలో చక్రాయపేట మండలంలో ఆయా గ్రామాల్లో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు పులివెందుల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ-పదాయిభీ అనే దానిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ ద్వారా పిల్లల్లోనూ, గర్భిణీల్లోనూ పోషకాలతో కూడిన ఆహారం, వారి జీవన విధానంలో మార్పులు తెచ్చేలా ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాయన్నారు. పిల్లలను ఆకర్షించేలా ఆటపాటలతో విద్యను నేర్పించాలని కోరారు. బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటలపాటు నాణ్యతగల ప్రీ-స్కూల్ బోధన అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వేంపల్లె సూపర్‌వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వల్లూరు

కడప - తాడిపత్రి జాతీయ రహదారి కుమారునిపల్లె వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగాదేవి అనే మహిళ గాయపడింది. మండలంలోని కుమారునిపల్లెకు చెందిన గంగాదేవి ద్విచక్ర వాహనంలో గ్రామం నుంచి రోడ్డు దాటుతూండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. తీవ్రంగా గాయ పడిన గంగాదేవిని చికిత్స నిమిత్తం 108లో కడప రిమ్స్‌కు తరలించారు.

స్కూటర్‌ను ఢీ కొన్న లారీ

చైన్ స్నాచింగ్‌కు యత్నించిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక మహేశ్వర నగర్‌లో ఇటీవల చైన్ స్నాచింగ్‌కు యత్నించిన ఓ వ్యక్తిని, మైనర్ బాలుడ్ని బుధవారం అరెస్టు చేసినట్లు సిఐ నరేష్‌బాబు తెలిపారు. ఆ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం సిఐ మాట్లాడుతూ లక్ష్మీదేవి అనే మహిళ మహేశ్వర్ నగర్‌లో చిల్లర దుకాణం నడుపుతోంది. ప్రకాష్ నగర్‌కు చెందిన ప్రణయ్‌కుమార్ చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తున్నాడు. ఈ క్రమంలో లక్ష్మీదేవి అంగట్లో ఉన్నప్పుడు సిగరెట్లు కావాలని కొనేందుకు వెళుతూ.. తనతోపాటు బాలుడ్ని వెంట తెచ్చుకున్నాడు. లక్ష్మీదేవి మెడలో బంగారు గొలుసు గమనించి లాక్కొని వెళ్లేందుకు ప్రయత్నించాడు. లక్ష్మీదేవి కేకలు వేయడంతో ఆమె భర్త, సమీపంలో ఉన్న వారందరూ పోగయ్యారు. ఈ పరిస్థితుల్లో అక్కడి నుంచి ప్రణయ్‌కుమార్ పరారయ్యాడు. లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. బుధవారం ప్రొద్దుటూరు రోడ్డులో హనుమనగుత్తి రస్తాలో ప్రణయ్‌కుమార్‌ను, బాలుడ్ని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

అరెస్టు చూపుతున్న సిఐ నరేష్‌బాబు

అందని 'ఉపాధి' బిల్లులు

ఇబ్బందులు పడుతున్న మినీ గోకుల లబ్ధిదారులు-ఆరువారాలుగా కూలీలూ ఎదురుచూపు

కోరగుంటపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రైతులు, గొర్రెల పెంపకం దారులు, కోళ్ల పెంపకం దారులకు మినీ గోకులాలు(పశువుల షెడ్డు) ఏర్పాటుకు శ్రీకారం చుట్టుంది. ఒక్కో షెడ్డుకు పశువుల సంఖ్య ఆధారంగా షెడ్డుకు రూ2.30లక్షలతో మండల వ్యాప్తంగా 31 షెడ్లు(మినీ గోకులాలు) నిర్మించారు. వీటికి దాదాపుగా రూ.60 లక్షలు లబ్ధిదారులకు మంజూరు కావాల్సి ఉంది. నిర్మాణాలు పూర్తయినప్పటికీ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. జనవరి నెలలో పూర్తయిన మినీ గోకులాలను అధికార పార్టీ కూటమి నాయకులు పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవం చేశారు. నేటికీ వాటికి బిల్లులు మంజూరు కాలేదు. ఉపాధి కూలీలకు సైతం వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 5,304 మంది కూలీలు జాబ్‌కార్డు కలిగి ఉన్నారు. వీరిలో 1,200 మంది కూలీలు ఉపాధి పనులకు వెళుతున్నారు. కూలీలకు ఆరువారాలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడు తున్నారు. ఈ కారణంగా చాలా గ్రామాల్లో కూలీల సంఖ్య తగ్గిపోయింది. ముఖ్యంగా ఉపాధి పను లకు వచ్చే జాబ్ కార్డుదారులు చాలా మంది డ్వాక్రా సంఘాల సభ్యులుగా ఉన్నారు. వీరు ప్రతినెల వారి కంతులు సంఘాల్లో తీసు కున్న రుణాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఉపాధి పనులకు వెళితే బిల్లులు రాని కారణంగా రైతు పనులకు వెళుతున్నామని కూలీలు చెబు తు న్నారు. అధికారులు చర్యలు తీసుకొని త్వరగా బిల్లులు మంజూరు చేసేలా చూడాలని మినీ గోకులం లబ్ధిదారులు, ఉపాధి కూలీలు కోరు తున్నారు.

బిల్లుల కోసం ఎదురు చూస్తున్నాం..

ఆరువారాలుగా ఉపాధి పనులకు వెళుతున్నప్పటికీ వేతనాలు మంజూరు కాలేదు. కుటుంబ పోషణ చాలా భారంగా మారింది. బిల్లులు మంజూరు కాకపోవడంతో ఉపాధి పనులకు వెళ్లకుండా వ్యవసాయ పనులకు వెళుతున్నాం. **- రాజేశ్వరి, ఉపాధి కూలీ, కోరగుంటపల్లి**

మినీ గోకులం పూర్తయినా బిల్లు రాలేదు..

మినీ గోకులం నిర్మాణం పూర్తి చేసి రెండు నెలలు అయినా బిల్లులు మంజూరు కాలేదు. బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నాం.

- రామేశ్వర్‌రెడ్డి, మినీ గోకులం లబ్ధిదారుడు, గురజాల

బిల్లులు రాని విషయం వాస్తవమే..

ఆరువారాలుగా ఉపాధి కూలీలకు, ఇతర ఉపాధి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కాని విషయం వాస్తవమే. మార్చి చివరి నాటికి బిల్లులు వారి ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉంది. **- కృష్ణమూర్తి, ఎంపిడిఒ**

బిల్లు మంజూరు కాని మినీ గోకులం

టిడిపిలో గ్రూపు కుమ్ములాటలు

రోడ్డు పనులను అడ్డుకున్న వ్యతిరేక గ్రూపు.. గుంపులను చెదరగొట్టిన డిఎస్‌పి

సంఘటనాస్థలంలో గుంపును చెదరగొడుతున్న డిఎస్‌పి, పోలీసులు

ప్రజాశక్తి - వేముల

వేముల గొందిపల్లెలోని పులివెందుల-కడప ప్రధాన రహదరి నుంచి పొలాలకు వెళ్లే మట్టి దారి వేసే విషయంలో బుధవారం టిడిపిలోని రెండు గ్రూపుల మధ్య ఉద్రిక్తతత చోటుచేసుకుంది. మట్టిదారి నిమిత్తం గత ప్రభుత్వం రూ.20లక్షలు మంజూరు చేసిందని కాంట్రాక్టర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. ఆ బిల్లులు ఇంకా 20 శాతం మంజూరు కావాలని టిడిపి కాంట్రాక్టర్ గంగాధర్‌రెడ్డి వివరించారు. గొందిపల్లి గ్రామంలోని ఎమ్మెల్సీ గ్రూపునకు చెందిన టిడిపి నాయకుడు బొజ్జ మైసూరారెడ్డి గత ప్రభుత్వంలో పూర్తయిన మట్టి రోడ్డును మళ్లీ రోడ్డు వేయడానికి రూ.5 లక్షల నిధులతో అప్రూవల్ తెచ్చుకున్నాడు. బుధవారం రోడ్డు వేయడానికి టిప్పర్లు, హిటాచి మిషన్ తీసుకెళ్తుండగా అదే గ్రామానికి చెందిన టిడిపి మండల యువత అధ్యక్షుడు ఆసం విశ్వేశ్వర్‌రెడ్డి, అతని అనుచర వర్గం రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నారని వేముల పోలీస్‌స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆర్కేవ్యాలీ సిఐ ఉలసయ్య తెలిపారు. మంజూరు ఆర్డర్ తెచ్చుకున్న చోట ఎమ్మెల్సీ గ్రూపునకు చెందిన వ్యక్తి యథావిధిగా రోడ్డు వేసుకోవచ్చని సిఐ తెలిపారు. దీనిపై పంచాయతీ రాజ్ ఎఇ అబ్దుల్లా మాట్లాడుతూ 2024 డిసెంబర్‌లో జడ్పీ నిధుల కింద రోడ్డు వేసుకోవడానికి అనుమతులు వచ్చాయని, ఆ చోట మాత్రమే మట్టి రోడ్డును పూర్తి చేసుకోవాలని ఎఇ తెలిపారు. ఇరు గ్రూపుల వారు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో సమాచారం అందుకున్న పులివెందుల డిఎస్‌పి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. సిఐ ఉలసయ్య, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది అక్కడ ఉన్న గుంపును చెదరగొట్టారు. సంఘటన స్థలం నుంచి వారిని పంపించేశారు.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి

గోపవరం అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రానున్న రోజుల్లో గోపవరం పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బుధవారం గోపవరం పంచాయితీలో పలువురు వార్డ్ మెంబర్లు, పలువురు వైసిపి నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది వైసిపి ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అభివృద్ధి చేసుకోవాలనే సదుద్దేశ్యంతో చేరుతున్నారని తెలిపారు. ఆ మేరకు వారికి సహకరిస్తామని వివరించారు. పార్టీలో చేరిన వారిలో సీనియర్ నాయకులు కొండయ్య మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సమయంలో చేసిన ఒప్పందాన్ని రాచమల్లు విస్మరించి, ఉప సర్పంచ్ పదవిని తమకు కాకుండా చేస్తున్నారని టిడిపిలో చేరానని తెలిపారు. చేరినవారిలో వార్డు మెంబర్స్ మండ్ల రమాదేవి, గాయత్రి, లక్ష్మీదేవి, ఆది రెడ్డి, రామలక్ష్మమ్మ, లక్షిదేవి, నాయకులు వెంకట రాముడు, పురుషోత్తం, నరసింహ, రవి, వెంకట్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, చంద్ర హాస్‌రెడ్డి, సూరజ్ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు బచ్చల ప్రతాప్, పొట్టు లక్ష్మిరెడ్డి, అల్లబకాష్ పాల్గొన్నారు.

ప్రజల వద్దే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - చక్రాయపేట

ప్రజా సమ స్యలను వారి వద్దనే పరిష్కరిస్తామని మండల టిడిపి అధ్యక్షులు తాళ్లపల్లె మహేశ్వ రరెడ్డి తెలిపారు. మండ లంలోని చిలేకాంపల్లి గ్రామం గొందిలో ఏళ్ల తరబడి ఇరు పార్టీలకు సంబంధించి పొలా ల్లోకి పోయే దారి సమస్యగా మారింది. విషయం తెలు సుకున్న మహేశ్వర్‌రెడ్డి బుధ;వారం సంఘట నాస్థ లానికి చేరుకుని ఇరుపార్టీల నాయకులకు నచ్చజెప్పి, సమస్యను పరిష్కరించారు. సిసి రోడ్డు వేసేందుకు మార్గం సుగమం చేసినందుకు గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. బోరు సమస్యను కూడా పరిష్కరించారు. పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాహిత్య డిగ్రీ కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ గుర్తింపు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక సాహిత్య డిగ్రీ కళాశాల(యోగివేమన విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థ)కు న్యాక్ బి గ్రేడు గుర్తింపు లభించినట్లు యాజమాన్యం ప్రతినిధులు సంజీవరెడ్డి సాయిరాంరెడ్డి తెలిపారు. ఆ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఉత్తమ విద్యాబోధన, సువిశాల తరగతి గదులు, ఉత్తమ ఫలితాల సాధన వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని బి గ్రేడ్ లభించినట్లు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు మరింత కృషి చేస్తామని యాజమాన్యం పేర్కొంది.

రంగనాథస్వామి కొత్త రథానికి అనుమతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రంగనాథస్వామి కొత్త రథం నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. రూ.60 లక్షలతో రథాన్ని నిర్మించడానికి గతంలో టెండర్లు జరిగాయి. ప్రభుత్వం మారడంతో అవి ఆగిపోయాయి. ఇటీవల భక్తులు ఈ విషయాన్ని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఆయన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు టెండర్లను ఆమోదించి, పనులు ప్రారంభింప జేయాలని ఆదేశించారు. ఆ మేరకు దేవాదాయ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక కొత్త ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో బుధవారం పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల ఆటో ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. వీరిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసీయస్ ఇన్‌ఛార్జి పార్నపల్లి కిషోర్, నియోజవర్గ విద్యార్థి విభాగ నాయకులు జశ్వంత్‌రెడ్డి ఆస్పత్రికెళ్లి విద్యార్థులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకుండా ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

నేడు 'ఉపాధి' ఓపెన్ ఫోరం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో గతేడాది నిర్వహించిన ఉపాధి పనులకు సంబంధించి ఓపెన్ ఫోరం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఉపాధి హామీ పథకం ఎపిఒ జయభారతి తెలిపారు. సింహాద్రిపురం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు హాజరుకావాలని వారు కోరారు.

తువ్వపల్లెలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని తువ్వపల్లి గ్రామంలో చప్పిడి శ్రీను ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగినట్లు ఫైర్ అధికారి శివరామిరెడ్డి చెప్పారు. బుధవారం మధ్యాహ్నం శ్రీనుకు చెందిన పాత ఇంట్లో అగ్నిప్రమాదం జరగడంతో సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేశారని తెలిపారు. ఇంట్లో ఉన్న మంచాలు, కుర్చీలతోపాటు ఇతర వస్తువులు మంటల్లో కాలిపోయాయని తెలిపారు. దాదాపు రూ.40 వేలు నష్టం వాటిల్లిందని శివరామిరెడ్డి తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

సానపురెడ్డి అమృత, W/o ఎస్.నాగిరెడ్డి, వినాయక అపార్ట్‌మెంటు, ముత్తరాసుపల్లె, కడప నగరం & జిల్లా గారు మరియు సానపురెడ్డి సుబ్బలక్ష్మమ్మ గారి పేరు మీదున్న కడప అర్బన్ సబ్ రిజిస్ట్రార్ వారిచే రిజిష్టరు కాబడిన 8225/2018 నెంబరు గల ఒరిజినల్ సెటిల్‌మెంటు దస్తావేజు ముత్తరాసుపల్లె నుండి తే.05.03.2025న కడప జిల్లా కోర్టు దగ్గర జిరాక్స్ కొరకు తీసుకొని పోయి తిరిగి వస్తుండగా జిల్లా కోర్టు దగ్గర సదరు ఒరిజినల్ డాక్యుమెంటు పోగొట్టుకొనడము జరిగినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు. సెల్: **9182543049.**

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA

O.S.No.744 of 2023

Between:
M/s Canara Bank, (e-syndicate Bank), represented by its Branch Manager, Station Road Branch, Kadapa City.

...Plaintiff

And

1. Smt. Syamanaboina Anitha, wife of Naga Raju, aged about 40 years, Hindu, resident of D.No. 20/859, Co-operative Colony, Kadapa City and District.

...Defendant No. 1

SUIT SUMMON TO DEFENDANT NO.1

Please take summon that the plaintiff has filed the above suit against you for recovery of loan amount and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 05.05.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate for the Plaintiff,
Kadapa. Cell: 8500271919.

ఎడకు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

పూజ ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రొద్దుటూరు మండలంలోని చౌడూరు వద్ద ఉన్న పూజ ఇంటర్నేషనల్ స్కూల్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం ఆయన ఆర్‌డిఒ కార్యాలయంలో ఎఒ మనోహర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత శుక్రవారం పూజ ఇంటర్నేషనల్ స్కూల్లో డీన్ 9వ తరగతి విద్యార్థిపై విచక్షణారహితంగా ప్లాస్టిక్ పైపుతో కొట్టడంపై తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశార న్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. గతంలో స్కూల్లో అనేక అనుమానాలు రేకెత్తించే సంఘ టనలు కూడా జరిగాయని బహిరంగ ఆరోపణలు ఉన్నాయన్నారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్నారని తెలిపారు. విద్యార్థిని గాయపరిచిన డీన్‌పై చర్యలు తీసుకొని పూజ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తు న్నామన్నారు. డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, రమేష్, రఘు పాల్గొన్నారు.

ఎరువులు తగిన మోతాదులో వాడుకోవాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

పంట సాగు చేసేముందు మట్టి ఆరోగ్యం, సమగ్ర నివేదికలో సూచించిన ప్రకారం ఎరువులు తగిన మోతాదులో వాడుకోవాలని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి రైతులకు సూచించారు. ఉప్పలూరు గ్రామంలో బుధవారం భూసార పరీక్షా ఫలితాల పత్రాలను ఎఒ రైతులకు అందిజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి పరిశీలన నిమిత్తం భూసార పరీక్షా కేంద్రానికి పంపామన్నారు. ఫలితాలకు సంబంధించి రైతులకు అందజేసిన మట్టి ఆరోగ్యం, సమగ్ర నివేదిక (సాయిల్ హెల్త్ కార్డు)లో సూచించిన ప్రకారం సాగు చేసే పంటలకు ఎరువులు వాడుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో భూసార పరిరక్షణ పథకం కింద రైతులకు కార్డులను అందజేసినట్లు తెలిపారు. భూసార పరీక్ష కార్డు వల్ల కలిగే ప్రయోజనాలు, ఎరువులు వాడుకునే విధానం రైతులకు వివరించారు. రైతులు కార్డు జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయకు విజేత పాఠశాల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - ఖాజీపేట

నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మైదుకూరు రోడ్డులోని విజేత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. ఈ ఫలితాల్లో పాలగిరి వీర వైష్ణవి, కొత్తూరు స్వాతి ఏంజెల్, తూగంట్ల ధరూణ్ నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మిదేవి తెలిపారు. ప్రతి ఏటా తమ పాఠశాల విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విజయాలు సాధిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవోదయకు ఎంపికైన విద్యార్థులకు యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించి బహుమతులను అందజేశారు.

రేపు చాపాడు మండల సమావేశం

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు మండల సర్వ సభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి టి.లక్ష్మమయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వీరకిషోర్ తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతారని తెలిపారు. మండలస్థాయి అధికారులు తమ నివేదికలతో సమావేశానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో గుర్తించిన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు మాత్రమే హాజరుకావాలని, వారి కుటుంబ సభ్యులు, ఇతరులకు ప్రవేశం లేదన్నారు. ముందస్తు సమాచారం లేకుండా అధికారులు సమావేశానికి గైర్హాజరైతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ హెచ్చరించారు.

అయాన్ బజాజ్ షోరూంకు బెస్ట్ సేల్స్ అవార్డు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పులివెందుల రోడ్డులో ఉన్న అయాన్ బజాజ్ షోరూంకు బెస్ట్ సేల్స్, బెస్ట్ ఫెర్‌ఫార్మెన్స్, బెస్ట్ సర్వీసు అవార్డు వచ్చినట్లు షోరూం యాజమాని డాక్టర్ ఇబ్రహీం తెలిపారు. 2024 సంవత్సరానికి బజాజ్ టూ వీలర్ సంస్థ అయాన్ బజాజ్ షోరూంకు అంద జేసినట్లు చెప్పారు. అవార్డుతోపాటు షోరూం యాజమాని డాక్టర్ ఇబ్రహీంను బజాజ్ టూ వీలర్ సంస్థ అధి నేతలు సత్కరించి బహుమతి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అయాన్ బజాజ్ షోరూం కాలాను గుణంగా ప్రజల ఆదరణ పొందుతున్నడంతో బెస్ట్ అవార్డు వచ్చిందని తెలిపారు. బజాజ్ టూ వీలర్ ఇంజిన్, మైలేజ్, మాడల్ పరంగా ప్రతి ఒక్కరిని ఆకటు కుందన్నారు. తమ షోరూంకు బెస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు వచ్చిన శుభసందర్భంగా అయాన్ బజాజ్ షోరూంలో ఏ బజాజ్ వాహనం కొనుగోలు చేసినా అలాంటి వాహన ప్రేమికులకు 6 ఏళ్ల వారంటీ, 10 సర్వీసులు, ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్, ఫైనాన్సులో కొనుగోలు చేసే వారికి డౌన్ పేమెంట్‌లో ఇంట్రెస్ట్‌తో వాహనాలను డెలివరీ చేయిస్తామని తెలిపారు.

అవార్డు అందుకుంటున్న ఇబ్రహీం

ప్రవేశ పరీక్ష 13కు వాయిదా

లింగాల : ఐదవ తరగతి గురుకులం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13వ తేదీకి వాయి దా పడినట్లు ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యవతమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారన్నారు.జూనియర్ ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA

O.S.No.637 of 2023

Between:
M/s Canara Bank, (e-syndicate Bank), represented by its Branch Manager, Station Road Branch, Kadapa City.

...Plaintiff

And

1. Smt. Garisapati Subbalakshamma, wife of G. Prathap, Hindu, aged about 47 years, doing business, Residing at Alankhanpalli, Kadapa City and District.
2. Jajala Ramanaiah, Son of Venkata Ramaiah, aged about 49 years, Hindu, Business, resident of Alankhanpalli, Kadapa City and District.

...Defendant Nos. 1&2

SUIT SUMMONS TO DEFENDANT Nos.1& 2

Please take summons that the plaintiff has filed the above suit against you for recovery of loan amount and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 25.04.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate for the Plaintiff,
Kadapa. Cell: 8500271919.